ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
31-07-2025,గురువారం



## విద్యుత్ శాఖపై: సీఎం సమీక్ష

**హైదరాబాద్,జూలై31:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మరో విద్యుత్ పంపిణీ సంస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పనిచేస్తున్నాయి. కొత్త డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.వ్యవసాయం, ప్రభుత్వ విద్యా సంస్థలు, గృహ జ్యోతి పథకానికి ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురానున్నారు. ఈ నిర్ణయం వల్ల పథకాల అమలు మరింత సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం తన నివాసంలో విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖలో సంస్కరణలు అవసరమని ఆయన అన్నారు. కొత్త డిస్కం ఏర్పాటు వల్ల ప్రస్తుత పంపిణీ సంస్థల పనితీరు మెరుగుపడుతుందని తెలిపారు.జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని ఆశాభావం రాష్ట్రంలో డిస్కంల పనితీరు మెరుగుపడితే జాతీయ స్థాయిలో రేటింగ్ కూడా పెరుగుతుందని సీఎం పేర్కొన్నారు. పునర్ వ్యవస్థీకరణ ద్వారా విద్యుత్ రంగంలో సమర్థత పెరుగుతుందని ఆయన చెప్పారు.డిస్కంలపై ఉన్న భారీ రుణభారం తగ్గించాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. రుణాలపై అధిక వడ్డీలు చెల్లించడం వల్ల సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. తక్కువ వడ్డీ రేట్లతో రుణాలను రీస్ట్రక్చర్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని >>2

# కాళేశ్వరంపై నేడు ప్రభుత్వానికి నివేదిక?



### కాళేశ్వరం విచారణ ముగిసింది: నివేదిక ప్రభుత్వానికి సమర్పన

**భూపాలపల్లి, జూలై31:**తెలంగాణ రాష్ట్రంలో అత్యంత కీలకమైన కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్‌పీసీఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించడానికి సిద్ధమైంది.ఈ రోజుతో కమిషన్ గడువుముగుస్తున్న నేపథ్యంలో, తమ నివేదికను సీల్డ్‌కవర్‌లో ప్రభుత్వానికి అందజేయనున్నట్లు సమాచారం.ఈ నివేదిక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలోజరిగిన అక్రమాలు,లోపాలపై సమగ్ర వివరాలను వెల్లడించే అవకాశం ఉన్నందున,రాష్ట్ర రాజకీయాల్లో ఇదితీవ్ర చర్చనీయాంశంగా మారింది.కమిషన్ విచారణ,నివేదిక వివరాలు గతేడాది మార్చిలో ఏర్పాటుచేయబడిన ఈకమిషన్, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్నిఅంశాలపై లోతుగా విచారణ జరిపింది.ఈ విచారణలో భాగంగా 115 మందిని కమిషన్ విచారించినట్లు తెలుస్తోంది.వారి నుంచి సేకరించిన సమాచారం, ఆధారాల ఆధారంగా సుమారు 400 పేజీలతో కూడిన ఒక సమగ్ర నివేదికను కమిషన్ సిద్ధం చేసింది.ప్రాజెక్టు రూపకల్పన, అమలు, నిధులవినియోగం,నిర్వహణలో జరిగిన లోపాలపై ఈనివేదిక దృష్టి సారించిందని సమాచారం.గడువు పొడిగింపు,తదుపరి చర్యలు కమిషన్ గడువు నేటితో ముగుస్తున్నప్పటికీ,ప్రొటోకాల్‌ను మరో రెండు రోజులు పొడిగించినట్లు తెలుస్తోంది.ఈ నివేదిక సమర్పించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలు ఏ విధంగా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది.ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలు జరిగినట్లు తేలితే,వాటికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.ఈ నివేదిక తెలంగాణ రాజకీయాలపై, ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తుపై గణనీయమైన ప్రభావాన్ని చూపనుంది.




## ఏపీలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్

**అమరావతి,జూలై31:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీపీఎస్సీ ఉద్యోగ నియామక ప్రక్రియలో కీలక మార్పులు చేసింది. కొత్త మార్గదర్శకాలతో నియామకాలు వేగవంతం అవుతాయని,నిరుద్యోగులపై ఖర్చు భారాన్ని తగ్గిస్తాయని ప్రభుత్వం ప్రకటించింది.ఇప్పటి వరకు 25 వేల మందికి పైగా అభ్యర్థులు ఉంటేనే స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించేవారు. ఇకపై ఖాళీల సంఖ్య కంటే 200 రెట్లు ఎక్కువ అభ్యర్థులు ఉన్నప్పుడే స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తారు.ఈ మార్పుతో చాలా పోస్టుల కోసం కేవలం ఒకే మెయిన్స్ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.కొత్త విధానంలో ప్రతి పోస్టుకు ప్రిలిమ్స్,మెయిన్స్ వేర్వేరుగా రాయాల్సిన అవసరం ఉండదు. ఒకే మెయిన్స్ పరీక్ష ఆధారంగా అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుంది.దీంతో పరీక్షల సంఖ్య తగ్గి, ఎంపిక ప్రక్రియ వేగవంతమవుతుంది.నిరుద్యోగులకు ఊరట మళ్లీ మళ్లీ దరఖాస్తులు,పరీక్షల కోసం ఖర్చు చేయాల్సిన >>2

# సింగపూర్ టూర్ విజయవంతం
# మంత్రి లోకేష్ తిరుగు ప్రయాణం



**విజయవాడ, జూలై31:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్,ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సింగపూర్‌లో చేసిన నాలుగు రోజుల పర్యటన రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో విజయవంతమైంది.ఈ పర్యటన గురువారం ఉదయం ముగియగా,మంత్రి లోకేశ్‌కు అక్కడి ప్రవాస తెలుగు భారతీయులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ కంపెనీలకు ఎదురైన చేదు అనుభవాలను చెరిపేసి,వారిలో నమ్మకాన్ని నింపడంలో మంత్రి చేసిన ప్రయత్నాలు ఫలించాయి.ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచిన అపూర్వ స్పందన సింగపూర్ ప్రభుత్వ పెద్దలు, పారిశ్రామికవేత్తల నుంచి అపూర్వమైన స్పందన లభించడం ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను మరింతగా పెంచింది. ఈ పర్యటనలో మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రితో కలిసి కొన్ని కార్యక్రమాల్లో పాల్గొనగా,మరికొన్నింటిలో విడిగా పాల్గొన్నారు.మొత్తం 35 కార్యక్రమాల్లో లోకేశ్ పాల్గొన్నారు,వాటిలో 19 వన్‌టువన్ పారిశ్రామికవేత్తల చర్చలు,6 జీటుజీ (గవర్నమెంట్ టు గవర్నమెంట్) సమావేశాలు,4 రౌండ్ టేబుల్ సమావేశాలు,4 సైట్ విజిట్లు,2 రోడ్ షో/డయాస్పోరా ఈవెంట్‌లు ఉన్నాయి.ప్రవాసుల భాగస్వామ్యం, గ్లోబల్ కంపెనీలతో చర్చలు ముఖ్యమంత్రి నేతృత్వంలో సింగపూర్ వెళ్లిన బృందానికి సాధారణ తెలుగు ప్రవాసుల నుండి సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ షణ్ముగ రత్నం వరకు అద్భుతమైన స్వాగతం లభించింది. ఈ నెల 27న ఏపీఎన్ఆర్‌టీ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేశ్ చేసిన ప్రసంగం సింగపూర్ ఎన్నారైలలో స్ఫూర్తిని నింపింది. ఏపీ బ్రాండ్‌ను ప్రమోట్ చేయడంలో ఎన్నారైలు బ్రాండ్ అంబాసిడర్‌లుగా మారాలని లోకేశ్ ఇచ్చిన పిలుపు వారిలో చైతన్యాన్ని రగిల్చింది.ఈ పర్యటనలో ఎయిర్‌బస్, ఎవర్ వోల్ట్, గూగుల్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్, మురాటా ఇంజినీరింగ్, క్యారియర్, ఇన్ఫినియన్, ఐవీపీ సెమి, క్యాపిటా ల్యాండ్, ఏబీమ్ కన్సల్టింగ్, డీటీడీఎస్ వంటి అనేక గ్లోబల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేశ్ ఫలవంతమైన చర్చలు జరిపారు.పెట్టుబడిదారులకు భరోసా, భవిష్యత్ ప్రణాళికలు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూలతలు,పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు, అమలు చేస్తున్న సులభతర వాణిజ్య విధానాలను వివరిస్తూ మంత్రి జరిపిన చర్చలు పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి.ఏపీలో పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆసక్తిగా తెలుసుకున్న పారిశ్రామికవేత్తలు తమ ఉన్నత స్థాయి బృందాలతో చర్చించి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా,ఎంఓయూపై సంతకం చేసిన తర్వాత అనుమతుల నుండి కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించే వరకు అన్ని బాధ్యతలు ప్రభుత్వానివేనని మంత్రి ఇచ్చిన హామీ పరిశ్రమదారులను విశేషంగా ఆకర్షించింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా, దావోస్ పర్యటనల అనంతరం సింగపూర్‌లో మంత్రి లోకేశ్ చేసిన ఈ పెట్టుబడుల యాత్ర పారిశ్రామికవేత్తలలో విశ్వాసాన్ని నింపింది.




# రష్యాతో భారత్ సంబంధాలపై ట్రంప్ ఆగ్రహం

**న్యూఢిల్లీ,జూలై31:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ భారత్‌రష్యాల మధ్య వాణిజ్య బంధాన్ని తీవ్రంగా విమర్శించారు.ఇప్పటికే భారతీయ దిగుమతులపై 25 శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో, రష్యాతో ఉన్న భారత్ సంబంధాలపై ఆయన తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సుంకాల నిర్ణయానికి రష్యా ప్రధాన కారణమని, భారత్ రష్యా నుంచి పెద్ద ఎత్తున చమురు కొనుగోలు చేయడం వలన అమెరికా ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు.సోషల్ మీడియా వేదికగా ట్రంప్ కామెంట్లు ట్రంప్ తన సోషల్ మీడియా వేదికలో పోస్ట్ చేస్తూ, రష్యాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడంపై తాను వ్యక్తిగతంగా అభ్యంతరం పెట్టడం లేదని కానీ, అది భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. తాము న్యూఢిల్లీతో తక్కువ స్థాయిలో మాత్రమే వ్యాపారం చేస్తున్నప్పటికీ, వాషింగ్టన్‌న్యూఢిల్లీ మధ్య వాణిజ్య లోటు చాలా ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ కూడా ఒకటి. అమెరికా తన వాణిజ్య లోటును తగ్గించుకోవడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని >>2

## ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి, డిజిటల్ సేవల విస్తరణపై దృష్టి



**విజయవాడ, జూలై31:** ఎంఎస్ఎం ఈ కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలని, వాటి లబ్దిచివరి ప్రయోజన దారుల వరకూచేరాలన్న దేతమలక్ష్యం అని ఎంఎస్ఎంఈ,సిర్ఫ్,ఎన్ఆర్ఎ వ్యవహారాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పథకాల అమలుపై మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎం ఈడెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి సాధనాలు రూపొందించాల్సిన అవసరాన్ని మంత్రి వివరించారు.ప్రత్యేక రంగాలవారీగా అవసరాలను గమనించి నైపుణ్యాలను అందించాలని,సాధారణ పద్ధతులు ఫలితాలు ఇవ్వలేవని స్పష్టంచేశారు.ఈసమీక్ష సమావేశం లో కార్పొరేషన్ చైర్మన్‌తమ్మిరెడ్డి శివశంకరరావు,సీఈఓ విశ్వమనోహరన్ తో పాటు పరిశ్రమలశాఖ,ఎంఎస్ఎం ఈడీసీఅధికారులు పాల్గొన్నారు.ఎంఎస్ఈసిడిపి పథకం కింద ఏర్పాటు చేస్తున్న కామన్ ఫెసిలిటీ సెంటర్ల(సీఎఫ్సీలు)నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అమలులో ఎదురయ్యే అడ్డంకులను తక్షణమే అధిగమించాలని సూచించారు.రైజింగ్ అండ్‌యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పర్ఫార్మెన్స్(రాంప్) పథకం అమలులో భాగంగా,జిల్లా కలెక్టర్లు నేరుగా >>2

## ఆంక్షల మధ్య నెల్లూరు పర్యటనలో జగన్



**నెల్లూరు, జూలై 31:**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాజా పర్యటనతో నెల్లూరు జిల్లాలో రాజకీయ ఉత్కంఠ పెరిగింది.గత పర్యటనలో చోటు చేసుకున్న దృశ్యాలే మరోసారి ప్రత్యక్షమయ్యాయి. ప్రజల ఉత్సాహం, పోలీసులు వేసిన ఆంక్షలు, లాఠీ ఛార్జ్‌ల నేపథ్యంలో నెల్లూరులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.హెలికాప్టర్‌లో చేరిన జగన్–జనసంద్రంలో మారిన హెలిప్యాడ్ జగన్ మోహన్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా నెల్లూరు చేరారు.ఈ వార్త తెలుసుకున్న కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అయితే హెలిప్యాడ్ ప్రాంతానికి అనుమతి లేదంటూ పోలీసులు కార్యకర్తలను అడ్డుకున్నారు. ఇది ప్రజలతో పోలీసులకు మధ్య ఘర్షణకు దారి తీసింది.లాఠీ ఛార్జ్ పోలీసుల తీరుపై వైసీపీ నేతల ఆగ్రహం జగన్ కాన్వాయ్ నెల్లూరు జైలుకు చేరే క్రమంలో ప్రజలు, కార్యకర్తలు మార్గంలో గుమికూడగా,పోలీసులు వారిని చెదరగొట్టేందుకు లాఠీ ఛార్జ్ చేశారు.ఈ చర్యపై వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శాంతియుతంగా వచ్చే ప్రజలపై లాఠీ ఛార్జ్ చేయడమెందుకు?" అంటూ ప్రశ్నించారు.కాకాణి పరామర్శ.ప్రసన్న కుమార్ రెడ్డి బైఠాయింపు జగన్, నెల్లూరు జైలులోని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించారు. జగన్ వెంట కాకాణి కూతురు, ఎంపీ గురుమూర్తి, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు వెళ్లారు. తర్వాత మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లే క్రమంలో ప్రజలపై మరోసారి పోలీసుల లాఠీ ఛార్జ్ జరిగింది. దీనిని నిరసిస్తూ ప్రసన్న కుమార్ రెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.గన్ అభిమానాన్ని మీరు ఆపలేరు"–ప్రసన్న కుమార్ రెడ్డి ప్రజలు జగన్‌ను చూడడానికి వస్తున్నారు. కానీ పోలీసులు వారిపై దాడులు చేస్తున్నారు. జనం రాకుండా రోడ్లు తవ్వేస్తున్నారు. మీరు ఎంత చేసినా జగన్ అభిమానులను ఆపలేరు,అంటూ ప్రసన్న కుమార్ రెడ్డి మండిపడ్డారు.పోలీసుల వైఖరిపై ప్రజల్లో అసంతృప్తి వెల్లివిరిసింది.

# విలీన గ్రామాలకు స్థానిక ఎన్నికలు లేనట్టే



**హైదరాబాద్,జూలై31:** తెలంగాణలో స్థానిక ఎన్నికలవేడి రాజుకుంటున్న వేళ,సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరువు,జిన్నారం మండలాల్లోని 18 గ్రామాల ప్రజలకు ఎన్నికలు లేనట్టే.ఈ గ్రామాలనుమున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.దీంతో ఈ గ్రామాల ఓటర్లు ఇకపై మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయనున్నారు. అయితే,ఈవిలీనం కారణంగా ఉపాధి హామీపథకానికి వీరుదూరం కానుండటంతో ప్రభుత్వంతమకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కోరుతున్నారు.రాష్ట్ర ఎన్నికల అధికారులు స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి.నోటిఫికేషన్ విడుదల చేయడమే మిగిలింది.తెలంగాణ హైకోర్టు కూడా సెప్టెంబర్30 లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది.ఇదిలా ఉంటే ఓ ఆసక్తికర వార్త వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలోని ఓ మండలంలో ఉన్న 18 గ్రామాలకు స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్టే అని చెబుతున్నారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం. మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు,జిన్నారం మండలాల్లోని 18 గ్రామాలను మున్సి పాలిటీలో విలీనంచేస్తూ గెజిట్ విడుదల చేసింది.ఇందుకు 2018 పంచాయతీ రాజ్ చట్టానికి సవరణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవవర్మ ఆమోదం తెలిపారు.ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఆ 18 గ్రామ పంచాయతీలను స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నుంచి తొలగించనున్నారు.అలానే ఈ గ్రామాల ఓటర్లను మున్సిపాలిటీలో కలపనున్నారు.దీంతో ఈ 18 గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్లే అని చెబుతున్నారు.తెలంగాణ కేబినెట్ రాష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపాలిటీలను ఏర్పాటు చేస్తూ తీర్మానం చేసింది. జిన్నారం,ఇంద్రేశంలను మున్సి పాలిటీలుగా ప్రకటించింది. ఈక్రమంలో వీటి పరిధిలోని అనగా పటాన్ చెరువులో 8,జిన్నారంలో 10 గ్రామాలను కొత్త మున్సిపాలిటీలో విలీనం చేసింది ప్రభుత్వం.ఈ నిర్ణయం వల్ల ఎంపీటీసీ స్థానాలతో పాటుగా ఒక ఎంపీపీ స్థానం కూడా తగ్గుతుందని అధికారులు తెలిపారు.కాగా,ఇన్నాళ్లు ఈ 18 గ్రామాల ఓటర్లు స్థానిక సంస్థల ఎలక్షన్లో పాల్గొని ఓట్లు వేశారు.తాజా నిర్ణయంతో వీరంతా ఇక నుంచి మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.త్వరలో పంచాయతీరాజ్ శాఖ ఎంపీటీసీల డీలిమిటేషన్ షెడ్యూల్కు ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపింది.దీనిపై అభ్యంతరాల స్వీకరణ,పరిష్కారం తర్వాత అధికారులు తుది జాబితాను ప్రకటించనున్నారు. ఉపాధిహామీ పథకానికి దూరం ఈ 18గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో ఆ గ్రామాల ప్రజలు ఉపాధి హామీపథకానికి దూరం కానున్నారు.ఈ గ్రామాలు మున్సిపాలిటీల్లో కలవడం వల్ల ఇక నుంచి ఈగ్రామాల ప్రజలకు ఉపాధి హామీపథకం వర్తించదు.గ్రామస్తులు ఈఅంశం పైస్పందిస్తూ ప్రభుత్వమే తమకు ఏదో ఒక ఉపాధి కల్పించేలా చూడాలని వేడుకుంటున్నారు.

## అమెరికాలో కూలిన ఎఫ్ 35 యుద్ధ విమానం



**కాలిఫోర్నియా,జూలై31:** అమెరికాలో ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. అత్యాధునికమైన యుద్ధవిమానం ఎఫ్35 శిక్షణ సమయంలో ప్రమాద వశాత్తూ కూలిపోయింది.కాలిఫోర్నియాలోని ఫ్రెస్నో నగరానికి సమీపంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.శిక్షణ సమయంలో ప్రమాదం ఈరోజు ఉదయం అమెరికా కాలమానం ప్రకారం 6:30 గంటల సమయంలోఫ్రెస్నో నగరానికి సుమారు 64కిలోమీటర్ల దూరంలో ఈయుద్ధ విమానం కూలిపోయిందని అమెరికా నేవీ అధికారికంగా ప్రకటించింది.ప్రమాద సమయంలో పైలట్ శిక్షణ తీసుకుంటున్నట్లు వెల్లడించారు.పైలట్ ప్రాణాపాయం తప్పింది విమానంలో ప్రమాదం ఏర్పడిన వెంటనే పైలట్ అప్రమత్తమై పారాచూట్ సాయంతో బయటకు దూకి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. అయితే అతడికి స్వల్పంగా గాయాలైనట్లు సమాచారం.వెంటనే అతడిని వైద్య >>2

# విద్యుత్ శాఖపై: సీఎం సమీక్ష

>> ఆయన ఆదేశించారు. సోలార్ విద్యుత్ వినియోగంపై దృష్టి ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత్ సంస్థల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచాలని సీఎం సూచించారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం అనువైన భవనాలను గుర్తించాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని ఆయన చెప్పారు. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కొత్త డిస్కం ఏర్పాటు, రుణాల పునర్ వ్యవస్థీకరణ, సోలార్ విద్యుత్ వినియోగం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రభుత్వ లక్ష్యం – మెరుగైన సేవలు కొత్త డిస్కం ఏర్పాటుతో విద్యుత్ పంపిణీ మరింత సమర్థవంతంగా అవుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. రుణభారం తగ్గి, ఉచిత విద్యుత్ పథకాలు సమయానికి చేరతాయని అధికారులు భావిస్తున్నారు. ఈ నిర్ణయంతో విద్యుత్ శాఖలో కొత్త మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారులకు మెరుగైన సేవలు అందే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసింది.

# ఏపీలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్

>> అవసరం ఉండదు. ఒకే పరీక్షతో ఉద్యోగ నియామకాలు పూర్తవడం వల్ల సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయి. ఇది నిరుద్యోగులకు పెద్ద ఉపశమనం అవుతుంది. ఏపీపీఎస్సీ ప్రతిపాదనలపై పరిశీలన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కొత్త విధానం విద్యార్థులకు, పరిపాలనకు సులభంగా ఉంటుంది. భవిష్యత్తులో ఎక్కువ శాతం నియామకాలు ఈ విధానంలోనే జరగనున్నాయని అధికారులు భావిస్తున్నారు. పారదర్శకత, వేగం పెరుగుతాయని అంచనా విశ్లేషకుల ప్రకారం ఈ మార్పులతో నియామకాల్లో పారదర్శకత పెరుగుతుంది. ఎంపిక ప్రక్రియ వేగవంతమవుతుంది. నాణ్యమైన అభ్యర్థులు తక్కువ సమయంలోనే ఎంపిక కానున్నారని అభిప్రాయపడుతున్నారు. నిరుద్యోగుల ఆశలు మరింత బలంగా ఈ మార్పులతో వేలాది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పరీక్షల ఒత్తిడి తగ్గి, ఉద్యోగ భర్తీ వేగం పెరగనుంది. ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయం నిరుద్యోగులకు పెద్ద ఊరటగా మారింది. ఈ సంస్కరణలు అమల్లోకి రావడంతో ఉద్యోగ నియామకాలు మరింత సులభతరం అవుతాయని అధికారులు తెలిపారు. ఇకపై ఏపీపీఎస్సీ నియామకాలు సమయానికి పూర్తి చేయబడతాయని ఆశిస్తున్నారు.

## ఉపాధి నైపుణ్యాల అభివృద్ధి, డిజిటల్ సేవల విస్తరణపై దృష్టి

>> రంగంలోకి దిగాలని మంత్రి పిలుపునిచ్చారు. పథకాలు ఉన్నా, అవి వ్యాపారవేత్తలకు తెలిసినప్పుడే ఉపయోగ పడతాయన్నారు. పిఎం విశ్వకర్మ పథకంతోపాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గల లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని ఉపాధి సృష్టి కార్యక్రమం (పీఎంఇజిపి) అమలు స్థితిగతులను కూడా మంత్రి సమీక్షించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు సమాచారం సులభంగా అందించే ఉద్దేశంతో ఏఐ ఆధారిత చాట్బాటు రూపొందించాలని మంత్రి ప్రతిపాదించారు. ప్రాథమిక సమాచారం కోసం ఎంటర్ప్రెన్యూర్లు వేచి చూడాల్సిన అవసరం ఉండకూడదన్నారు.

## రష్యాతో భారత్ సంబంధాలపై ట్రంప్ ఆగ్రహం

>> కాపాడుకోవడానికి తప్పనిసరిగా ఈ సుంకాలు విధించాల్సి వచ్చింది" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రష్యా చమురు దిగుమతులే కారణమా? రష్యా నుంచి దిగుమతుల కారణంగా యూఎస్ పెనాల్టీలకు గురైన మొదటి దేశం భారతే కాగా, న్యూఢిల్లీతో అమెరికా చాలా తక్కువ వ్యాపారం చేస్తోందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అలాగే భారత్ తమకు మిత్ర దేశమే అయినప్పటికీ.. తమపై భారత్ చాలా పెద్ద ఎత్తున సుంకాలు విధించిందని పునరుద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు తమపై విధించే సుంకాల కంటే ఇవి చాలా ఎక్కువని చెప్పారు. అందుకే తాము చాలా ఏళ్లుగా ఇండియాతో తక్కువ వ్యాపారం చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తాము వాషింగ్టన్‌తో ఎలాంటి వ్యాపారం చేయడం లేదని తేల్చి చెప్పారు. అంతటితో ఆగకుండా ఆ రష్యా మాజీ అధ్యక్షుడు దమిత్రి మద్వెదేవ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అమెరికాలో కూలిన ఎఫ్35 యుద్ధ విమానం

>> సాయం కోసం సమీపంలోని విమానాశ్రయంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి అతడి పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు తెలుస్తోంది. మంటలు అదుపులోకి విమానకూలిన తర్వాత ప్రమాదస్థలంలో తీవ్ర మంటలు వ్యాపించాయి. స్థానిక అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై ప్రాథమికంగా విచారణ ప్రారంభమైంది. ఈఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కూలుతున్న ఎఫ్35 విమానం, ఆపై ఎగిసిపడుతున్న మంటలు ప్రజల్లో ఆందోళన రేపుతున్నాయి.

# ఉప ఎన్నికలకు సన్నద్ధం అవ్వాలి: కేటీఆర్



**హైదరాబాద్, జూలై 31:** తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఉప ఎన్నికల చర్చ మళ్లీ వేడెక్కింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన సంచలన పోస్ట్ ఈ చర్చకు మరింత ఊపునిచ్చింది. మరో మూడు నెలల్లో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని, పార్టీ శ్రేణులు అందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వివాదం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిపోవడంపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. గురువారం వెలువడిన ఈ తీర్పులో, మూడు నెలల్లోగా అసెంబ్లీ స్పీకర్ ఈ అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ తీర్పుతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేగింది. కేటీఆర్ ధన్యవాదాలు ఈ తీర్పుపై స్పందించిన కేటీఆర్ తన ఎక్స్ (మునుపటి ట్విట్టర్) వేదికగా ఒక పోస్ట్ చేశారు. ఆయన సత్యమేవ జయతే" అంటూ ప్రారంభించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ పార్టీ హర్షిస్తున్నదని తెలిపారు. ముఖ్య న్యాయమూర్తికి ధన్యవాదాలు తెలుపుతూ, ఫిరాయింపులు ప్రజల తీర్పును అవమానపరిచే చర్యలని, ఇటువంటి చర్యలకు ఇక ముద్రవేయాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తోందని కేటీఆర్ తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈక్రమంలో దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఫిరాయింపు పిటిషన్‌పై ఏళ్ల తరబడి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో పెట్టడం సరికాదని తెలిపారు. దీనిపై స్పీకర్‌కు 3 నెలల సమయం ఇచ్చింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 3 మురికి వాడల వాసుల అంగీకారం




**హైదరాబాద్, జూలై 31:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం హైదరాబాద్ లోనూ అమలు కానుంది. నగరంలో గుడిసెలు, తాత్కాలిక నివాసాలు ఉన్న ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలను సేకరిస్తున్నారు. ఇప్పటికే యాకూతురా, మలక్పేట, కంటోన్మెంట్ ప్రాంతాల ప్రజలు స్థలాలు ఇచ్చేందుకు అంగీకరించారు. జీ+3 లేదా జీ+5 విధానంలో 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్లను నిర్మించనున్నారు. ఈ పథకం కోసం జీహెచ్ఎంసీకి 10 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందరిమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టా త్మకంగా భావిస్తోంది. ఇప్పటివరకు మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. అవన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. శ్రీగ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రక్రియ ఓ కొలిక్కి రావడంతో ఇప్పుడు హైదరాబాద్ నగరంలో కూడా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇందుకోసం రెవెన్యూ, జీహెచ్ఎంసీ విభాగాలు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నాయి. నగరంలో గుడిసెలు, తాత్కాలిక నివాసాలు ఉన్న ప్రాంతాల్లో స్థలాలను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇచ్చేందుకు అంగీకరించేలా స్థానికులతో అధికారులు చర్చలు జరుపుతున్నారు. అంగీకరించని వారికి కౌన్సెలింగ్ నిర్వహించి ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు యాకూతగుడిసెలు, కంటోన్మెంట్లోని అంబేద్కర్ నగర్ వాసులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. ఈ మూడు ప్రాంతాల్లో 222 ఇళ్లు నిర్మించే అవకాశ ముందని ఇందిరమ్మ ఇళ్ల రాకతో ఈ మురికి వాడలు కనుమరుగవుతాయని అంటున్నారు. ముందుగా ఇక్కడే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో గుర్తింపు పొందిన మురికివాడలు 1486 ఉన్నాయి. వీటిలో దాదాపు సగానికి పైగా ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. అయితే పలు చోట్ల కొత్త మురికివాడలు వెలుస్తున్నాయి. ఈక్రమంలో అధికారులు ఆయా ప్రాంతాల్లో ఉంటున్న స్థానికులను ఇందిరమ్మ ఇళ్లకు స్థలం ఇచ్చేలా. ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు.

# మళ్లీ టాస్ ఓడిన టీమిండియా



**మాంచెస్టర్, జూలై 31:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భారత్ మరోసారి టాస్ ఓడిపోయింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్‌లోనూ టాస్ అదృష్టం భారత్ వైపు నిలవలేదు. ఆఖరి టెస్ట్ మ్యాచ్‌లోనూ అదే పరిస్థితి పునరావృతమై, ఇంగ్లండ్ తాత్కాలిక కెప్టెన్ ఓలీ పోప్‌టాస్ గెలిచాడు. టాస్ అనంతరం ఆయన ముందుగా బౌలింగ్ ఎంచుకోవాలని నిర్ణయించారు. పిచ్ పరిస్థితులు, వాతావరణం దృష్ట్యా ఈనిర్ణయం సరైనదని ఆయనఅభిప్రాయపడ్డారు. టాస్ అనంతరం ఓలీపోప్ వ్యాఖ్యలు టాస్ గెలిచిన అనంతరం ఓలీపోప్ మాట్లాడుతూ, మేం ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాం. ఓవర్‌కాస్ట్ కండిషన్స్ ఉన్నందున బంతి స్వింగ్ అవుతుందని భావిస్తున్నాం. ఈపిచ్‌బౌలర్లకు కొంత సహకరించనుంది. అందుకే బ్యాటింగ్ కంటే బౌలింగ్ మాకు లాభదాయకమని నిర్ణయించుకున్నాం"అనిఅన్నారు. తమకు కెప్టెన్ లేక పోవడం జట్టుకులోటని ఆయన అంగీకరించినప్పటికీ, జట్టు బ్యాలెన్స్ బాగానే ఉందనిచెప్పారు. ఇంగ్లండ్ తుది జట్టులో మార్పులు ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టులో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. గాయాల కారణంగా ప్రధాన ఆటగాళ్లను విశ్రాంతి ఇవ్వగా, కొత్త ఆటగాళ్లకు అవకాశం లభించింది. గస్ అట్కిన్సన్, ఓవర్టన్ వంటి ఆటగాళ్ల బ్యాటింగ్‌లో కూడా తమ వంతు సహకారం అందిస్తారని ఓలీపోప్ విశ్వాసం వ్యక్తంచేశారు. మా జట్టులో డీప్ బ్యాటింగ్ లైనప్ ఉంది. కొత్త ఆటగాళ్లు కూడా తుది జట్టులో భాగం కావడంతో మరింత ఉత్సాహం ఏర్పడింది. మేం ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నాం" అని ఆయన చెప్పారు. శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ మరోవైపు టాస్ ఓడినా తమకు జరిగే నష్టం ఏం లేదని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. మేం విజయాలు సాధించినంత కాల టాస్ మాకు పెద్ద సమస్యే కాదు. తుది జట్టు ఎంపికపై నిన్న కాస్త గందరగోళానికి గురయ్యాం. వాతావరణం కాస్త మేఘావృతమై ఉంది. కానీ పిచ్ బాగుంది. తొలి ఇన్నింగ్స్‌లో భారీస్కోర్ చేయాలనుకుంటున్నాం. ఈ వికెట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నా. తుది జట్టులో మూడు మార్పులు చేశాం. రిషభ్‌పంత్ స్థానంలో ధ్రువ్‌జురెల్, శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్‌నాయర్, బుమ్రాప్లేస్‌లో ప్రసిధ్‌కృష్ణ తుది జట్టులోకివచ్చారు. బ్యాటింగ్ డెప్త్ కోసమే కరుణ్ నాయర్‌ను తుది జట్టులోకి తీసుకున్నాం. మేం ప్రతీ మ్యాచ్ గెలవాలనుకుంటాం. భారత్ తుదిజట్టులో మార్పులు ఈసిరీస్‌లో మేం గెలుపు ముంగిట ఓడిపోయాం. 510 శాతం అదనపు కృషి పెడితే విజయం దక్కుతుంది. మా కుర్రాళ్లంతా ఈ మ్యాచ్ కోసం సిద్ధంగా అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. అందరూ ఊహించనట్లుగానే టీమిండియా స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు ఈమ్యాచ్‌లోనూ అవకాశం దక్కలేదు. టీమిండియా ఎక్స్‌ట్రాబ్యాటర్‌తో బరిలోకిదిగడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. భారత్ : యశస్విజైస్వాల్, కేఎల్‌రాహుల్, సాయిసుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కరుణ్ నాయర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, ఆకాష్‌దీప్, ప్రసిధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్. ఇంగ్లండ్ : జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్.


# 5 రోజుల్లోనే రూ.30 కోట్లు రాబట్టిన మహావతార్ నరసింహ




అంచనాలు లేకుండానే సంచలనం సృష్టించిన మహావతార్ నరసింహ సాధారణంగా పెద్ద స్టార్ క్యాస్టింగ్, భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద విజయం సాధిస్తాయి. కానీ, కొన్నిసార్లు ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన సినిమాలు కూడా సంచలనం సృష్టిస్తాయి. ఇప్పుడు అలాంటి కోవలోనే ఒక యానిమేటెడ్ పౌరాణిక చిత్రం దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. 5 రోజుల్లోనే రూ.30 కోట్లు రాబట్టిన మహావతార్ నరసింహ 2025లో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న మహావతార్ నరసింహ 2025లో ఇప్పటికే ఛావా, జురాసిక్ వరల్డ్ రీబర్త్, సితారే జమీన్ పర్, సైయారా వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలు విడుదలయ్యాయి. అయితే, వాటి సరసన ఇప్పుడు మహావతార్ నరసింహ అనే యానిమేటెడ్ పౌరాణిక చిత్రం నిలిచింది. కేవలం 2 గంటల 10 నిమిషాల నిడివితో కొత్త రూపంలో ప్రేక్షకులను అలరిస్తున్న ఈ సినిమా, జూలై 25న విడుదలైంది. రూ.4 కోట్ల బడ్జెట్‌తో రూ.30 కోట్ల వసూళ్లు కేవలం రూ.4 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమైన మహావతార్ నరసింహ విడుదలైన ఐదు రోజుల్లోనే దాదాపు రూ.30 కోట్లు వసూలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. విడుదలైన మొదటి రోజు రూ.1.75కోట్లు, రెండవ రోజు రూ.4.6కోట్లు, మూడవ రోజు రూ.9.5 కోట్లు, నాల్గవ రోజు రూ.6 కోట్లు, ఐదవ రోజు రూ.7.7కోట్లు వసూలు చేసింది. ఇప్పటివరకు భారతదేశంలో ఈ చిత్రం రూ. 29.55 కోట్లు రాబట్టింది. స్టార్ హీరోహీరోయిన్లు లేకపోయినప్పటికీ, ఈ సినిమాకు ప్రేక్షకులు థియేటర్ల వద్ద క్యూ కడుతున్నారు.లో 9.7 రేటింగ్‌తో దూసుకుపోతున్న ఈ చిత్రం ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. మహావతార్ నరసింహ యానిమేషన్ సినిమానా? మహావతార్ నరసింహ అనేది యానిమేటెడ్ సినిమా. ఇది అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించిన పౌరాణిక యాక్షన్‌అడ్వెంచర్ చిత్రం. ఈ సినిమా అద్భుతమైన విజువల్స్ మరియు భావోద్వేగ కథనం ద్వారా విష్ణువు నరసింహ అవతారం యొక్క కథను చెబుతుందని వీడియోలు మరియు సమీక్షలు చెబుతున్నాయి. ది టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఒక సినిమా సమీక్ష ప్రకారం, ఇది దాని దృశ్య వైభవం మరియు కథ చెప్పడం కోసం ప్రశంసించబడింది, ముఖ్యంగా భారతీయ యానిమేటెడ్ పౌరాణిక సినిమాలో ఇది మొదటి ప్రయత్నం.

# మల్టీప్లెక్స్ బిజినెస్‌లోకి రవితేజ.. కింగ్‌డమ్‌తో గ్రాండ్ ఓపెనింగ్!

**టాలీవుడ్, జూలై 31:** రవితేజ మల్టీప్లెక్స్ బిజినెస్‌లోకి ఎంట్రీ: సినిమాస్ ప్రారంభం టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ ఇప్పుడు మల్టీప్లెక్స్ థియేటర్ల బిజినెస్‌లోకి అడుగుపెట్టారు. ఇప్పటికే మహేష్‌బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్ వంటి అగ్ర హీరోలు ఈ రంగంలోఉండగా, రవితేజ కూడా వారితో కలిశారు. గతంలోనే ఈ మల్టీప్లెక్స్ వ్యాపారంలోకి వస్తున్నట్లు ప్రకటించిన రవితేజ తాజాగా ఏషియన్ సంస్థతో కలిసి సినిమాస్ అనే మల్టీప్లెక్స్‌ను ప్రారంభించారు. కింగ్‌డమ్ సినిమాతో ప్రారంభం హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో ఉన్న ప్రజలకు ఇకపై ఈ అత్యాధునిక మల్టీప్లెక్స్ అందుబాటులోకి వచ్చింది. విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ సినిమా ప్రదర్శనతో ఈ మల్టీప్లెక్స్ ప్రారంభమైంది. రవితేజ స్వయంగా దీనికి సంబంధించిన ఒక వీడియోను కూడా విడుదల చేశారు. 6 స్క్రీన్లతో అత్యాధునిక థియేటర్ సినిమాస్ మల్టీప్లెక్స్ 6 స్క్రీన్లతో ప్రారంభమైంది. సినీ ప్రియులకు మెరుగైన వీక్షణ అనుభవాన్ని అందించేలా అత్యాధునిక సౌకర్యాలతో ఈ థియేటర్ నిర్మించబడినట్లు తెలుస్తోంది. సినిమా రంగంలో తనదైన ముద్ర వేసిన రవితేజ, ఇప్పుడు థియేటర్ల వ్యాపారంలోకి ప్రవేశించడం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది వనస్థలిపురంలోని సినీ అభిమానులకు మంచి వినోదాన్ని అందిస్తుందని ఆశిస్తున్నారు.




# రైతులకు తప్పని యూరియా కొరత



**సిద్ధిపేట, జూలై 31:** రాష్ట్రంలో రైతులకు యూరియాకొరత తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ముఖ్యంగా సిద్దిపేట జిల్లా అక్బర్ పేటభూంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నారు. సాగు సీజన్ మధ్యలో ఎరువుల కొరత రావడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంటలకు అవసరమైన యూరియా అందకపోవడం వల్ల పంట దిగుబడి ప్రభావితం కావచ్చనే భయంతో రైతులు దాదాపు రోజంతా ఎరువుల కోసం క్యూలలో నిలబడుతున్నారు. ఖాళీ చేతులతో రైతులు తెల్లవారు జామునే వ్యవసాయ కేంద్రం వద్దకు చేరుకుని యూరియా సరఫరా కోసం ఎదురుచూస్తున్నారు. కానీ సరఫరా తక్కువగారావడం, పంపిణీ సజావుగా జరగకపోవడం వల్ల పలువురు రైతులు ఖాళీ చేతులతో వెనుదిరుగుతున్నారు. పంటలు ఎండిపోతున్నాయి, కానీ యూరియా ఇవ్వడంలేదు. మా కోసం ఎరువులు సరిపడా ఎందుకు తేవడం లేదో ప్రభుత్వం చెప్పాలి"అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రాయలసీమ అభివృద్ధికి బిజెపి కృషి చేస్తోంది : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**అనంతపురం, జూలై 31:** రాయలసీమ అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కృషి చేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ రాయలసీమ సమస్యలపై 2007లో చేసిన తీర్మాణాన్ని అమలు చేసి ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసేలా కేంద్రం దృష్టికి తీసుకెళ్తమని పేర్కొన్నారు. జిల్లాలో హార్టికల్చర్ హబ్‌తోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి చేసే దిశగా బిజెపి కృషి చేస్తుందని పేర్కొన్నారు. హార్టికల్చర్ హబ్ అభివృద్ధిలో భాగంగా దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా కిసాన్ రైలును అనంతపురం నుంచి ప్రారంభించారని గుర్తు చేశారు. అనంతపురంలో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ రావడం శుభ పరిణామం అని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమతోపాటు టమోటా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కూడా త్వరలో రాయలసీమకు రాబోతోందని ఆయన పేర్కొన్నారు. పాడి పరిశ్రమలు కొంత మంది శాసిస్తుండటం వల్లే పాడి రైతులకు మంచి రేటు రావడం లేదని ఆయన అభిప్రాయ పడ్డారు. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకై రుణాలను అందించేందుకు కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో పెనుకొండ, కళ్యాణదుర్గంతోపాటు అనేక చారిత్రాత్మక కోటలు, దేవాలయాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసి జిల్లా సాంస్కృతిక వైభవాన్నిప్రపంచానికి చాటి చెప్పే దిశగా కేంద్రంతో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. అమల్లోకి వచ్చాయని, ప్రతి ఇంటి తలుపు తట్టి కేంద్రం అందించిన పథకాలను, అభివృద్ధిని వివరిస్తామని పేర్కొన్నారు.

# సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ పై ఎన్ హెచ్ ఆర్ సి ఆగ్రహం




**హైదరాబాద్, జూలై 31:** : రాష్ట్రం లోని సంక్షేమ శాఖలకు సంబంధించిన గురుకుల విద్యాలయాల్లో తరచూ జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సి)ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో జరిగిన 886 ఫుడ్ పాయిజన్ ఘటనల్లో 48 మంది మృతికి బాధ్యులైన అధికారులు, కాంట్రాక్టర్లపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నిం చింది. రాష్ట్రంలో నమోదైన 109 మానవ హక్కుల ఉల్లంఘనల కేసులకు సంబంధించి జూబ్లీహిల్స్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వన రుల అభివృద్ధి సంస్థలో రెండు రోజుల పాటు హ్యూమన్ ట్ కమిషన్ చేసిన బహిరంగ విచారణ ముగిసింది. రాష్ట్రంలో నమోదైన కేసుల్లో 87 కేసులు క్లోజ్ చేసింది. ఈ విచారణ సం దర్భంగా ప్రభుత్వ సీనియర్ అధి కారులు, ఎన్జీ ఓలు, మానవహక్కుల ఉద్యమకారులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించింది. దీంతో పూర్తి వివరాలతో 4వారాల్లో నివేదిక సమర్పించాలని ఎన్హెచ్ఆర్సీ అధికారులను ఆదేశించింది. అనంతరం కమిషన్ చైర్పర్సన్ జస్టిస్ వి రామ సుబ్రమణియన్ మీడియాతో మాట్లాడారు. దేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి ఎన్హాచైర్సీకి ప్రతిరోజు 250 వరకు ఆన్లైన్ ఫిర్యాదులు అందుతున్నాయని వెల్లడించారు.

# సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యంపై అసహనం




**విజయవాడ, జూలై 31:** సివిల్ వివాదం కేసు రాజీ చేసుకోవాలని పోలీసులు వేధించడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. బెదిరించి కేసును రాజీ చేసుకోవాలని పోలీసులు ఒత్తిడి చేయడం ఏమిటని ప్రశ్నించింది. పోలీసులు ఏం చేస్తున్నారో కోర్టుకు తెలియదని అనుకోవద్దని చెప్పింది. ఫిర్యాదు అందిన వెంటనే కేసునమోదు చేయకుండా తీరుబడిగా మీకు ఇష్టం వచ్చినప్పుడు నమోదు చేయడం ఏమిటని నిలదీసింది. పోలీసులకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సినఅవసరం ఉందని వ్యాఖ్యానించింది. పిటిషనర్ పఠాన్ కరీంసా వ్యవహారంలో జోక్యం చేసుకోరాదని, జోక్యం చేసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని పల్నాడుజిల్లా, పిడుగురాళ్ల ఎస్ఎ హెచ్చను హెచ్చరించింది. పోలీసుల నిర్బంధంలో ఉన్న వైసిపి కార్యకర్త పఠాన్ కరీంసాకోర్టులో హాజరైన విషయాన్ని రికార్డుల్లోనమోదు చేసింది. ఆయనభార్య పఠాన్ సైదాబీ దాఖలు చేసిన పిటిషన్పై విచారణను మూసేస్తున్నట్లు జస్టిస్ రావురఘు నందన రావు, జస్టిస్ జగడం సుమతిడివిజన్ బెంచ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తన భర్తను పోలీసులు నిర్బంధించి కోర్టులో హాజరుపర్చలేదంటూ సైదాబీ పిటిషన్ వేశారు. కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీసులుపఠాన్ కరీంసాను హైకోర్టులో హాజరుపర్చారు. కరీంసా తరఫు న్యాయవాది సూరపరెడ్డి గౌతమి వాదిస్తూ, పిటిషనర్ సివిల్ వివాదంలో పిడుగురాళ్ల ఎస్ హెచ్ జోక్యం చేసుకుంటున్నారని చెప్పారు. కరీంసాకల్పించుకుని ఎస్‌హెచ్ ఓవ్యవహరిస్తున్నారని చెప్పారు. దీంతో హైకోర్టు పోలీసుల తీరును తప్పుపట్టింది. సివిల్ వివాదాల్లో పోలీసులు అత్యుత్సాహం చూపడం సరికాదని హైకోర్టుస్పష్టం చేసింది.

## ఆదాయ పన్ను విభాగం చీఫ్ కమిషనర్‌గా అనిల్ కుమార్

**విజయవాడ, జూలై 31:** ఆదాయపన్ను విభాగం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల పిన్సిపాల్ చీఫ్ కమీషనర్గామోరం పూడిఅనిల్ కుమార్ మంగళవారం హైదరాబాద్లో భాధ్యతలు స్వీకరించారు. 1990 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి అయిన అనిల్కుమార్ స్వస్థలం ఏలూరు సమీపంలోని లింగపాలెం. వ్యవసాయ కుటుంబానికి చెందిన సత్యన్నారాయణ, కమలకుమారి దంపతులకు జన్మించిన ఆయన వివిధ హోదాల్లో విజయవాడ, గుంటూరు, హైదరాబాద్, బెంగుళూరు, ముంబయిలలో పనిచేశారు. ప్రస్తుతం కేరళ, లక్షద్వీప్ ల ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్గా పనిచేస్తున్నారు. 2016లో సురేష్బాబు తర్వాత ఏపీ, తెలంగాణ రీజియన్ కు ఐటీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్ గా పనిచేస్తున్నారు. 2016లో సురేష్‌బాబు తర్వాత ఏపీ, తెలంగాణ రీజియన్ కు ఐటీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్గా తెలుగు వ్యక్తి భాధ్యతలు చేపట్టారు. దేశంలో అధిక ఆదాయం వచ్చే వాటిలో ఒకటైన ఆంధ్ర, తెలంగాణ రీజియన్ ప్రిన్సిపల్‌చీఫ్ కమీషనర్‌గా భాధ్యతలు చేపట్టడం సంతోషంగా వెల్లడించారు.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD